10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# డీజీపీని కలిసిన కలెక్టర్



**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :** ఏలూరు జిల్లాకు వచ్చిన రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారకాతిరుమలరావు ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో రేంజ్ పరిధిలోని 6 జిల్లాల ఎస్పీలతో క్రైమ్ రివ్యూ నిమిత్తం ఆయన ఏలూరు వచ్చారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యల గురించి డిజీపీతో కలెక్టర్ చర్చించారు.

# పొలం పిలుస్తుంది గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్. ఆర్ మహేష్ కుమార్.






**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18:** కోనసీమ జిల్లాలో రుణ అర్హత కలిగిన కౌలుదారులందరకు రుణ అర్హత కార్డులు జీవో నెంబర్ 596 ప్రకారం నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పారదర్శకంగా జారీ చేయాలని వ్యవసాయ ఉద్యాన రెవెన్యూ అధికా రులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు బుధవారం స్థానిక కలెక్టరేట్లో రెవెన్యూ వ్యవసాయ ఉద్యాన సహకార శాఖల అధికారు లతో సమావేశం నిర్వహించి కౌలుదారుల రుణ అర్హతకా ర్డుల జారీ ,రుణాల కల్పన, వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి ఈ పంట నమోదు రైతు వారి ఈ కేవైసీ నమోదు సామాజిక తనిఖీ నిర్వహణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల రికార్డుల కంప్యూట రై జేషన్, వాణిజ్య బ్యాంకులు ఫ్యాక్స్ ద్వారా కౌలుధార రైతాంగానికి రుణాల కల్పన, ఆన్లైన్ ఉచిత ఇసుక విధానం,%వ%- పంట లో %వ% -ఫిష్ నమోదు కాకుండా జాగ్రత్తలు, అక్రమంగా ఇసుక , ఆక్వా చెరువుల ఏర్పాటు సాయిల్ ఎర్త్ నియంత్రణ చర్యలు పై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి జారీ చేసిన కౌలుదార రుణ కార్డులను చెక్ లిస్ట్ జీవో నిబంధనల మేరకు సవరించి ఈ నెల 25 నాటికి నివేదిక సమర్పించాలన్నారు. జాతీ య గ్రీన్ ట్రిబ్యునల్ వారి సూచనలకు అనుగుణంగా మాత్రమే ఆక్వా చెరువులకు అనుమతి ఇవ్వాలన్నారు. మండల తాసిల్దార్ కార్యాల యంలో కనీసం ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ రికార్డుల భద్రతపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని రికార్డులు కలిగి శిథిలావస్థకు చేరిన భవనాలకు ఇతర నిర్వహణ ఖర్చుల నిమిత్తం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు మండల కేంద్రాలలో వర్షపాతం రీడింగ్ నమోదయ్యే పరికరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 166 ప్రాథమిక వ్యవసా య సహకార పరపతి సంఘాల డేటా కంప్యూ టరీకరణ నూటికి నూరు శాతం పూర్తి చేసి అక్టోబర్ రెండు నాటికి సిద్ధం చే యాలని ఆదేశించారు విలేజ్ వ్యవసాయ అధికారి వీఆర్వోలు అదేంట్లికేషన్ తో అగ్రికల్చర్ ఏవోలు ఈ పంట నమోదు ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి సోషల్ ఆడిట్ కూడా పూర్తి చేయాలని మిగిలి ఉన్న రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా స్వీకరించి పూర్తి స్థాయిలో ఈ పంట రైతు వారి ఈ కేవైసీ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశిం చారు. కౌలుదారు రుణ అర్హత కార్డులు అర్హులందరికీ మంజూరు చేస్తూ పంట రుణాలు కూడా ఇప్పిం చాలని ఆదేశించారు. ఈ -పంట లో ఈ- ఫిష్ చెరువుల విస్తీర్ణం నమోదు కాకుండా మెలకువలు పాటిం చాల న్నారు. ఈనెల 19వ తేదీ నుండి ప్రారంభించనున్న ఆన్లైన్లో ఉచిత ఇసుక పాలసీ విధానంపై సాంకేతిక నిపు ణులు అధికారులకు అవగా హన పెంపొందించారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి ఇసుక తవ్వకాలు ఇసుక విక్రయాలు నిర్వహించడం లేదని ఆయన స్పష్టం చేశారు అక్టోబర్ 15 నుండి పూర్తి స్థాయిలో రీచ్ లలో యార్డు లలో ఇసుక లభిస్తుం దని ఆయన స్పష్టం చేశారు ఇకపై ఆన్లైన్లో ఏపీ ఈ సేవ పోర్టల్ నందు జిల్లా గనులు భూగర్భ శాఖ పోర్టల్ లో ఇసుకను బుక్ చేయవచ్చునని లేదా గ్రామ సచివాలయాలలో కూడా నమోదు చేసుకుని అవకాశం ఉందని రవాణాకు కూడా ఆన్లైన్లో చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి డ్రోన్ కెమెరా ల ద్వారా మరియు కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ వ్యవస్థలు అందు బాటులోనికి తీసుకురావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భం గా పొలం పిలుస్తోంది గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి మురళీ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఉద్యాన అధికారి బివి రమణ ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ జె వి వి సత్యనా రాయణ జి కేశ వర్ధన్ రెడ్డి తాసిల్దార్లు వ్యవ సాయ ఉద్యాన సహకార అధికారులు పాల్గొన్నారు.

# యోగతోనే శారీరక, మానసిక ఆరోగ్యం: కలెక్టర్





**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -18:**యోగాతోని శారీరక, మానసిక ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.భీమవరం ఆదర్శ కాలనీలో అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్, సాకారాత్మ ఫౌండేషన్ సంకల్ప సమాధి యోగ ఆధ్యాత్మిక ఆరోగ్య సేవా సంస్థ సిద్ధ ఆశ్రమం సంయుక్తంగా ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న ఆధ్వర్యంలో సంకల్ప సమాధి యోగ కార్యక్రమమును కలెక్టర్ నాగరాణి జ్యోతి ప్రజ్వలచేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని యోగా అభ్యాసనపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. యోగాతో శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గించి వారిని నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేసి ఆరోగ్యమైన, ఆనందకరమైన జీవితాన్ని అనుభవించాలని అన్నారు. యోగాకు భారత ప్రధాని చాలా విశిష్టమైన స్థానాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21 రోజులు పాటు జరిగే సంకల్ప సిద్ధి ఉచిత యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రోజుల్లో పెద్దవారు నుండి పిల్లల వరకు అనేక రకముల ఒత్తిడి కు గురి అవుతున్నారని దీని నుండి మనం మనల్ని కాపాడుకోవాలంటే యోగను ప్రతి ఒక్కరూ రోజువారి చర్యలో భాగంగా చేసుకోవాలని అన్నారు. ఇంతటి సంకల్ప సిద్ధి కార్యక్రమమును నిర్వహిస్తున్న అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి వి ఎస్ ఎస్ ఎన్ రాజు (డి టి డి సి బాబు)ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఎమ్.ఎస్ సర్జికల్ ఆంకాలజి మరియు ట్రస్ట్ మెంబర్ డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, డెర్మటాలజీ ఎండి మరియు ట్రస్ట్ మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ జిల్లా ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో త్వరలో భీమవరంలో ప్రాక్టీస్ పెట్టాలనే ఉద్దేశంతో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.తొలుత ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న యోగ విశిష్టతను వివరించగా, అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి వి ఎస్ ఎస్ ఎన్ రాజు (డి టి డి సి బాబు) ట్రస్ట్ ఏర్పాటు ఉద్దేశాన్ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న, అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు, ట్రస్ట్ మెంబర్ డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, డాక్టర్ ప్రియాంక వర్మ, గ్లోబల్ సర్వీస్ కోఆర్డినేటర్ లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, గౌరవ అతిథులు కె.నరసింహారావు, కె.అలివేలు మంగతాయారు, అల్లూరి ప్రసాద్, పిఎస్ఎన్ రాజు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు

## ఏలూరు రేంజ్ నేర సమీక్షా సమావేశంలో డీజీపీ ద్వారకా తిరుమలరావు



**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, సెప్టెంబర్ 18:**రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన ఏలూరులో ఆయన రేంజ్ పరిధిలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, తూర్పుగోదావరి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పోలీసులకు నేర పరిశోధన పై అవగాహన కల్పించామని చెప్పారు. గంజాయి నివారణపై దృష్టి సారించామని తెలిపారు.యాంటీ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో గంజాయిని అరికడతామని తెలిపారు. మైనర్ బాలికలపై జరుగు తున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ పెడతామని చెప్పారు. పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కోరారు . ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని స్పష్టం చేశారు. సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి అవసరమైన వనరులు సరిగా లేవని, వాటిలో ముఖ్యంగా వాహనాలు పాతబడ్డాయని, త్వరలో కొత్త వాహనాలు సమకూరుస్తామని చెప్పారు. సంక్షేమ విషయంలో సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామ న్నారు. క్షేత్రస్థాయిలో పోలీసులు బాగా చేయాలని కోరుకుంటున్నామని పోలీస్ సిబ్బందితో పాటు ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు కూడా సమన్వయం చేసుకుంటూ ఉండాలని తెలిపారు. త్వరలో పోలీసు రిక్రూట్మెంట్ చేస్తామని ఇందుకు కొంత సమయం పడుతుందని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు డిజిటల్ విధానం ద్వారా ఎక్కువ లావాదేవీలు చేస్తున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు వివరించారు . సైబర్ నేరాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాను చెప్పారు. ప్రస్తుతం గంజాయి మీద 100 రోజులు ప్రణాళిక రూపొందించామని, గంజాయి మాదకద్రవ్యాల పై ప్రజలకు, చిన్న పిల్లలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. పోలీసులు నైపుణ్యాలను పెంపొందించుకుని, పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు విజయవాడ, విశాఖపట్నంలోనే ఉన్నాయని వీటిని అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొత్త చట్టాల గురించి అన్ని పోలీస్ స్టేషన్లో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ మధ్యకాలంలో నూజివీడు మండలం పల్లెరముడి గ్రామంలో ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని 48 గంటల లోపు అరెస్టు చేసి రిమాండ్ పంపారని అన్నారు. నూజివీడు పెద్ద చెరువుకు గండిపడిన సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ సహాయంతో వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను రక్షించారని, విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు ఆస్తి నష్టం జరగకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఈ సమావేశానికి ఏలూరు రేంజ్ ఐజీ జి. వి.జి అశోక్ కుమార్,ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి,తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, కాకినాడ ఎస్పీ విక్రాంత్ పటేల్ , బి .ఆర్.అంబేద్కర్ కోనసీమ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

# నిర్వాసిత కాలనీలను సందర్శించిన సబ్ కలెక్టర్ కల్పశ్రీ....





**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్18:**మండలంలోని కొండమొదలు పంచాయతీ పోలవరం నిర్వాసిత గ్రామాలైన ఖర్చులూరు,కొండమొదలు ఆర్ అండ్ ఆర్ కాలనీలను రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ సందర్శించారు.ముందుగా నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.కాలనీలలో పర్యటించి స్థానిక గ్రామ పెద్దలతో మాట్లాడారు.నిర్వాసిత కాలనీలను పంచాయతీగా ఏర్పాటు చేయాలని,యువతకు ఉపాధి కల్పించాలని గ్రామ పెద్దలు కోరారు.పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు.పెండింగ్ లో ఉన్న కాలనీలను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు,సంబంధిత అధికారులకు,సబ్ కలెక్టర్ నెల రోజులు గడువు ఇచ్చారు.నిర్వాసితులకు ఇంకా ప్యాకేజీ పడలేదని వెంటనే వాటిపైన కూడా దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ కు నిర్వాసితులు వినతి పత్రాలు అందజేశారు.సబ్ కలెక్టర్ స్పందించి వాటిని కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవీపట్నం తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో రత్నకుమారి,రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,గ్రామ పెద్దలు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్రియకు చర్యలు: కలెక్టర్



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -18:**ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, తొలి విడతగా తాడేపల్లిగూడెం మండలంలో అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించమన్నారు. ఇప్పటికే ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పలు స్థాయిలలో పర్యవేక్షణ నిమిత్తం జిల్లా,డివిజనల్, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం కావలసిన గోనెసంచులు, రవాణా కొరకు కావలసిన వాహణములను సమకూర్చడం జరుగుచున్నదన్నారు.జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో రైతులకు ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు విధానంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. ప్రధానంగా ఖరీఫ్ 2024-25 పంట కాలమునకు గాను రైతులకు వారికి నచ్చినటువంటి రైస్ మిల్లును ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలానే కనీస మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలు, ఎఫ్ టి ఓ బయోమెట్రిక్ విధానం, రైతులు స్వయంగా గోనె సంచులు, హమాలీలు, వాహనములు ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వ లెక్కల ప్రకారం చెల్లించే పైకము గూర్చి అవగాహన సదస్సులలో రైతులకు వివరించడం జరిగిందన్నారు. రైతు సహాయక కేంద్రములలో కావలసిన మానవ వనరులను టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు హెల్పర్ లను సమకూర్చడం జరుగుచున్నదనీ, అలానే రైతు సహాయక కేంద్రములలో నాణ్యతా ప్రమాణాల పరీక్షలకు కావలసిన అన్ని పరికరాలను కూడా సమకూర్చడం జరుగుచున్నదనీ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, హెల్పర్లకు, కస్టోడియన్ అధికారులకు మరియు రైస్ మిల్లు సంబంధిత వ్యక్తులకు మాస్టర్ ట్రైనర్ ల చేత పలుమార్లు జిల్లా, డివిజనల్, మండల, గ్రామ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించుటకు ప్రణాళికను రూపొందించడం జరిగినదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## గణిత మాంత్రికుడు చింతపల్లి డేవిడ్ రాజు కు అరుదైన సత్కారం




**టీ నరసాపురం, కామవరపుకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** కామవరపుకోట శివారు కొమ్ముగూడెం అనే ఒక మారుమూల పల్లెలో జన్మించిన చింతపల్లి డేవిడ్ రాజు జర్మనీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మెంటల్ క్యాలిక్యులేషన్ వరల్డ్ కప్ ఇండియా తరఫు నుంచి మ్యాథమెటిక్స్ రిప్రజెంటివ్గా పాల్గొని సర్టిఫికెట్ పొందటం చాలా గర్వించదగిన విషయమని సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు అన్నారు. గణిత శాస్త్ర విభాగంలో పలు విధానాలను ఆవిష్కరిస్తూ గణిత మాంత్రికుడుగా పేరొందిన డేవిడ్ రాజు ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ఒక ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్నారు. డేవిడ్ రాజు తన విధులు నిర్వహిస్తూనే గణితంలో అనేక నూతన ఆవిష్కరణలు చేయడం ఆయనలో ఉన్న ప్రతిభకు తార్కాణమని చెప్పుకోవచ్చని మధు అన్నారు. డేవిడ్ రాజు విదేశాలలో జరిగే ఇటువంటి గణిత సదస్సులలో పాల్గొనటం తన కలగా అభివర్ణించేవారని, జర్మనీ వంటి దేశంలో పలు దేశాల నుండి వచ్చిన గణిత మేధావుల ముందు మెంటల్ క్యాలిక్యులేషన్లో తాను పాల్గొనడం మన ప్రాంతానికి గర్వకారణం అని అటువంటి వారిని ప్రతి ఒక్కరు కూడా ప్రోత్సహించాలని మధు తెలిపారు . డేవిడ్ రాజు ప్రతిభను దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గుర్తించాలని మధు అన్నారు .

## ఆర్.ఎస్ కు ఘన నివాళి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** మండలంలోని ఇటుకల గుంటలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రుద్రరాజు సత్యనారాయణ రాజుకూ సిపిఎం పార్టీ తాడేపల్లిగూడెం మండల కమిటీ తరఫున ఘన నివాళి అర్పించింది. ఆయన చిత్రపటానికి మండల కన్వీనర్ పాలుపూరి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం పార్టీ బలోపేతానికి ఆయన చేసిన పోరాటాలు మరువలేని వన్నారు. రైతాంగ సమస్యలపై యువజన, మహిళ దళితుల సమస్యల మీద అలుపెరిగిన పోరాటాలు చేసి కార్యకర్తలను ఆ బాటలో పయనించేలా చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో పాలు పూరి సత్యవతి, మల్లిపూడి సీతామాలక్ష్మి, మాగంటి వెంకటరమణ, పాశం వీరమని, పి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో మోడీ పుట్టినరోజు వేడుక



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుక తాడేపల్లిగూడెం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆహ్వానం మేరకు తాడేపల్లిగూడెం బిజెపి కన్వీనర్ ఈతకోట భీమ శంకరరావు మున్సిపల్ హాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ లో మోడీ పుట్టినరోజు వేడుకలు తిలకించారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వరి లో జరిగిన జన్మదిన వేడుకలు లైవ్ షోలో చూశారు. అనంతరం అక్కడ ఉన్న మున్సిపల్ సిబ్బంది తాతాజీతో కేక్ కట్ చేయించారు. ఈయనతో పాటు నర్సాపురం పార్లమెంటు మీడియా ఇన్చార్జి నరిశే సోమేశ్వరరావు, రామగాని సత్యనారాయణ ,భీమవరపు వెంకటేశ్వరరావు ,కంచర్ల రాజా బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 18** : జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బుధవారం పలువురిని పరామర్శించారు. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో జనసేన నాయకులు పితాని వీరబాబు గారి తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిసి వారిని పరామర్శించారు. మల్లేపల్లి గ్రామంలో జనసేన నాయకులు బత్తుల రమణ ఇటీవలే ప్రమాదానికి గురై చెవికి ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిసి వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, మల్లేపల్లి గణేష్, గోకేడ ప్రసాద్ , కాయల మణికంఠ, రేవూరి శ్రీనివాసు, బచ్చుల రాజు, వీరబాబు, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు.

### గణపతికి 108 రకాల ప్రసాదాలు సమర్పణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** లక్ష్మీ గణపతి మెకానిక్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దంపతులు పీటల మీద కూర్చుని పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. అదే క్రమంలో బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి భక్తులు 108 రకాల ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# గ్రామ బహిష్కరణ అంశంపై తహసిల్దార్,ఎస్సై గ్రామసభ...





## గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు..

**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్18:** మండలంలో పెద్దనూతులు గ్రామానికి చెందిన కామవరపు పండమ్మ అనే గిరిజన మహిళను వారి కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారు అనే వార్త కథనంపై విచారణ నిమిత్తం పెద్దనూతులు గ్రామంలో దేవీపట్నం తహసిల్దార్ రామకృష్ణ,దేవీపట్నం ఎస్సై నాగార్జున,ఆధ్వర్యంలో పెద్దనూతులు సర్పంచ్ చిన్న బుల్లబ్బాయి రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.తహసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ కామవరపు పండమ్మ అనే గిరిజన మహిళ గ్రామ బహిష్కరణకు గురైనట్టు ఇచ్చిన ఫిర్యాదు,వార్తాపత్రికల్లో వచ్చిన కథనాల మేరకు, గ్రామ సభలో చర్చించడం జరిగిందని అన్నారు.గ్రామస్తులో ఏ విధమైన బహిష్కరణ చేయలేదని,గ్రామంలో ఏ విధమైన తీర్మానం చేయలేదని,పండమ్మ గ్రామంలో అంతర్భాగమని అందరూ కలిసిమెలిసి ఉంటామని గ్రామస్తులు తీర్మానం చేశారని తెలియజేశారు.ఎస్సై నాగార్జున మాట్లాడుతూ పెద్దనూతులు గ్రామంలో ఎటువంటి బహిష్కరణ జరగలేదని అటువంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలిగించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి విజయ కుమారి,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి రఘుచైతన్య,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని కాపాడవచ్చు






### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** జగ్గంపేట – గోకవరం రోడ్డులో గల ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ పాఠంశెట్టి నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సౌజన్య భారతి కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి భావితరాలకు ఆరోగ్యాన్ని ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఒక ఉద్యమ రూపంలో జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోనూ మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకుని లక్ష పళ్ళ మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పీడీ సహాయ సహకారాలు అందించాలన్నారు. మొక్కలను పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు 60 సంవత్సరాలు పైబడినఉపాధి కూలీలను ఉపయోగించి మొక్కలకు నీరు రక్షణకు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి, ఒమ్మి రఘురాం, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో కె.వసంత కుమార్, ఉపాధి హామీ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ ఎలైన్మెంట్ పై తాసిల్దార్లు ఆర్డిఓ లతో చర్చించిన కలెక్టర్

**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18:** కోటిపల్లి – నరసాపు రం రైల్వే లైన్ ఏలైన్మెంట్ ప్రకారం క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా సర్వే చేసి గ్రామాలు మండలాలు వారీగా డివిజన్ స్థాయిలో మ్యాపులతో సహా ఏయే శాఖలకు సంబంధించి ప్రస్తుతం అలైన్మెంట్ లో ఉన్న గ్యాస్ పైప్ లైన్లు వివిధ రహదారులు ఇల్లు భవనాలు వంటి మౌలిక వసతులు తొలగించాల్సి వస్తుందో వాటి పూర్తి వివరాలను సమర్పిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత అధికారులు ఆదేశిం చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో అమలాపురం డివిజన్లోని తాసిల్దార్లు ఆర్డిఓలతో సమావేశం నిర్వహించి రైల్వే లైన్ ఏలైన్మెంట్ ప్రాథమికంగా నిర్వహించిన తొలి సర్వే నివేదికలపై తాసిల్దార్లు ఆర్డీవోలతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే లైన్ ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్నాయో వాటి వివరాలను సర్వే నంబర్లు వారీగా వాటిలో ఉన్న భవనాలు కాలు వలు గ్యాస్ ఆర్డబ్ల్యూఎస్ పైప్ లైన్లు రహదారులు పంట కాలువలు మురు గు కాలువలు మేజర్ ఎలక్ట్రికల్ లైన్లు తదితర వివరాలతో సమగ్రమైన నివేదికను రూపొందిం చాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశిం చారు. ఏ శాఖకు సంబంధించి ఏ యొక్క నిర్మాణాలు అలైన్మెంట్ లో ఉన్నాయో వాటిని పూర్తిగా సర్వే చేసి అవి ఎప్పుడు నిర్మితమయ్యా యి నిర్మాణం విలువ తదితర అంశాలను క్షుణ్ణంగా మ్యాప్లతో సహా రూపొందిం చాలని తదుపరి మరోమారు జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన నిర్వహించే సమా వేశంలో విపులంగా చర్చించి ఆయా శాఖలకు సమర్పించడం జరుగు తుందన్నారు అమలాపు రం మండలం లో భట్నవిల్లి కామనగరువు ఇమ్మిడి వరప్పాడు పేరూరు రోళ్ళ పాలెం చింతాడ గరువు, పేరూరు శివారు గ్రామాలు, అల్లవరం మండలంలో బోడస కుర్రు మామిడికుదురు




మండలంలో పెదపట్నం నగరం, గెద్దాడ, రాజోలు మండలంలో శివకోడు చింతపల్లి పాలగుమ్మి బి సావరం కడలి శివకోడు మలికిపురం మండలంలో మట్టపర్రు గుడిమెల్లంక, గ్రామాలు రైల్వే లైన్ అలైన్మెంట్ లో ఉన్నా యని ఆయన స్పష్టం చేశారు. పూర్తిస్థాయిలో నివేదిక రూపొందించిన అనంతరం ఏ శాఖకు సంబంధించిన కట్టడాలపై ఆ శాఖకు కూడా నివేదిక సమర్పించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డీవోలు జే వి వి సత్యనారాయణ జి కేశ వర్ధన్ రెడ్డి తాసిల్దార్లు పాల్గొన్నారు

# 538 హెక్టార్ల సాగులో ఉన్న వరి పంటలు ముంపు బారిన పడింది- కలెక్టర్

**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు గోదావరి వరదలు మూలంగా జిల్లా వ్యాప్తంగా 538 హెక్టార్ల లో సాగులో ఉన్న వరి పంటలు ముంపు బారిన పడిందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపా రు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామ్ ప్రకాష్ సిసోడియా అమ రావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భారీ వర్షాలు గోదావరి వరదలు మూలంగా ముంపు బారిన పడిన మండ లాలు గ్రామాలు వార్డులు పాక్షికంగా పూర్తిగా దెబ్బతిన్న పక్కా గృహాలు పాక్షికంగా పూర్తిగా దెబ్బతిన్న కచ్చా గృహాలు పూరి గుడిసెలు దెబ్బతిన్న పశువుల కొట్టాలు ప్రాణ నష్టాలు పశు నష్టాలు గొర్రెలు మేకల నష్టాలు పంట నష్టాలపై జిల్లాలవారీగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నష్టపోయిన గృహాలు మనుషులు పశువులకు చెల్లించిన నష్టపరిహారాలను గూర్చి ఆరా తీశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 538 హెక్టార్లలో వరి పంట ముంపు వారిని పడిందని 33 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఒక పశువుల కొట్టం దెబ్బ తిన్నదని ఉద్యాన పంట లు



1926 హెక్టార్లలో ముంపు బారిన పడి దెబ్బతిన్నాయని తెలిపారు. ఐదు గేదెలు 34 గొర్రెలు మేకలు భారీ వర్షాలకు మరణించాయన్నారు. 38,148 గృహాలు ముంపకు గురయ్యాయని ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వరద సహా యక చర్యల్లో భాగంగా నిత్యవసరాలు 35,330 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మురళీకృష్ణ ఏవో కాశీ విశ్వేశ్వర రావు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరి మిర్చి పంటల నష్టపరిహారం చెల్లించాలి.

**వి.ఆర్.పురం పెన్.పవర్. సెప్టెంబర్.18** భారీవర్షాలు వరదముంపు కారణంగా రెండు,సార్లు వరదలు రావడంతో రైతులు వరి,మిర్చి,పొగాకు,నారు మడులు,పూర్తి గా మునిగిపోవడంతో రైతులు పూర్తిగా నష్టపోయారని,పంట నష్టపరిహారం ఇచ్చి అన్నివిదాలుగా ఆదుకోవాలని,సి.పి.ఎం.పార్టీ నాయకులు,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రేఖపల్లి,కామ్రేడ్ బొప్పెన భీమయ్య భవన్,వద్ద బుదవారం సి.పి.ఎం.మండల నాయకులు,పంకు సత్తిబాబు,అధ్యక్షతనలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పేరుతో నిర్వాసితులను తీవ్ర అన్యాయానికి పాలక ప్రభుత్వాలు గురి చేస్తున్నాయని,నష్టపరిహారం ఆర్.అండ్.ఆర్.ప్యాకేజీ ఇవ్వకుండా పునరావాసం కల్పించకుండా అన్యాయం చేస్తూ మరోపక్క కాపర్ డ్యామ్ నిర్మించి,ప్రతి సంవత్సరం రెండు మూడుసార్లు వచ్చిన వరదలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని,రైతుల పంటలను ముంచుతూ తీరని అన్యాయం చేస్తున్నారని, రైతులకు వరి,మిర్చి,తదితర పంటల నష్ట






పరిహారం చెల్లించాలని,హెచ్చరించారు.మండల రైతులకు అన్యాయం జరిగితే,పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని,అన్నారు.ఈ సమావేశంలో సి.పి.ఎం.మండల కార్యదర్శి సోయం చినబాబు,సున్నం రాజులు,మండల ఎం.పి.పి కారం లక్ష్మి, శ్రీ రామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,సర్పంచులు వెట్టి లక్ష్మి,పూనెం సరోజిని ఎం.పి.టి.సి.పూనెం ప్రదీప్ కుమార్, మండల నాయకులు కారం సుందరయ్య,తోడం రాజు,కదల కొండారెడ్డి,వడ్లాది రమేష్,తుర్రం బాబురావు,సున్నం పార్వతి, పోడియం శ్రీరామ్మూర్తి,పులి బొజ్జి,కారం సత్తిబాబు,సి.పి.ఎం.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనానికి సేవ చేయడానికే జనసేన - సువర్ణ రాజు



**గోపాలపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి జనసేన నాయకులు వీర మహిళలు ఉన్నారని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. మండలంలోని సగ్గొండ గ్రామపంచాయతీ పరిధిలోని గోపవరం గ్రామానికి చెందిన జనసేన అభిమాని చాపల సుభాష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సువర్ణ రాజు జనసేన నాయకులతో కలిసి ఆ కుటుంబాన్ని కలిసి పరామర్శించి ఓదార్చారు. ఆ పార్టీ తరపున బాధిత కుటుంబానికి 150 కేజీల బియ్యం 5000 రూపాయల నగదు అందజేశారు. భవిష్యత్తులో ఏ సమస్య ఎదురైనా జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పోసిన గణపతి, గంగోలు గ్రామ పార్టీ అధ్యక్షులు గేరా ఫణింద్ర, మల్లీశ్వరరావు, సాయి, ముప్పిడి రాజేష్, జాలి పత్తి సందీప్, గాలింకి వంశీ, సూర్య, పండు, ముత్యాలరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి: కలెక్టర్ నాగరాణి

### డిటిడిసి బాబు ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విలువచేసే 380 రైయిన్ కోట్ కిట్లు పంపిణీ




**పోదూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -18:** ప్రతిరోజు ఎందరో జీవితాల్లో ఆరోగ్య వెలుగులను నింపుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం ఆదర్శనగర్ లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు ఆధ్వర్యంలో రూ. 1.5 లక్షల విలువచేసే పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోటు కిట్స్ ను కలెక్టర్ నాగరాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నడిచే దేవుళ్ళని కొనియాడారు. మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మన వంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను ఉంచాలన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు అక్టోబర్ 2 వరకు జరుగుతాయని, మన ఆలోచనలో పరుశుభ్రతపై మార్పు రావాలని, అది నిరంతరం కొనసాగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, ట్రస్ట్ మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఊరేగింపుతో గణపతి నిమజ్జనం

### -హాజరైన నగర ప్రముఖులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** స్థానిక నందివాడ వారివీధిలో వజ్రగణపతి ఆలయం శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23 వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం భారీ ఊరేగింపుతోలక్ష్మీగణపతి స్వామివారి నిమజ్జనం ఘనంగా జరిగింది. నగర ప్రముఖులు,మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత భారీ అన్నసమారాధన జరిగింది. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుతరామారావు (బాబు), జనసేన సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ,సీసీసీ చానెల్ ఎండి పంతంకొండలరావు,మాజీ కార్పొరేటర్లు పొలసానపల్లి హనుమంతరావు,గూడూరి రాధిక,పోలువిజయలక్ష్మి, మానే దొరబాబు,గుత్తుల మురళీధర్,ప్రసాదుల హరనాథ్, మంచాల బాబ్జి,ఇసుకపల్లి శ్రీనివాస్, బెజవాడరాజకుమార్, కె.వై.ఎన్ బాబు,బళ్ళ సత్యవతి, రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు,గాండ్ల,తెలకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సంకిస భవానీ ప్రియ, బళ్ళ శ్రీనివాసరావు,శ్రీ ఉమా మార్కండేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇన్నమూరి దీపు,బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు,అడబాల రామకృష్ణారావు,ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్అందనాపల్లిసత్యనారాయణ, గుదే రఘు నరేష్, దూర్వాసుల సత్యనారాయణ, నందూరిసుబ్బారావు,వాసంశెట్టి గణేష్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులుఅందుకున్నారు. అన్న సమారాధన అనంతరం ఉత్సవ కమిటీసభ్యులు,చందా సత్రం మాజీ చైర్మన్ ,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సూర్యకుమారి దంపతులచే ఉద్వాసన కార్యక్రమం జరిగింది. అనంతరం భారీఊరేగింపుతో,మేళతాళాలు,తీన్మార్ ,యువత నృత్యాలతో గణపతి విగ్రహాన్ని గోదావరి నదిలో నిమజ్జనంచేశారు. కార్యక్రమంలో శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వాకచర్ల భరత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు చెక్కును అందచేస్తున్న- జయ్యవరపు.





### విజయవాడ ప్రజల రుణం తీర్చుకున్న చంద్రబాబు..

**టి నర్సాపురం, పెన్ పవర్, సెప్టెంబర్18:** ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా చంద్రబాబు నాయుడు వరద బాధితులకు సేవ చేసి ఓటు వేసి గెలిపించుకున్న విజయవాడ ప్రజల రుణం తీర్చుకున్నారని టీడీపి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జయ్యవరపు శ్రీరామ్మూర్తి అన్నారు. చంద్రబాబు చేస్తున్న సేవను గుర్తించి బుధవారం సెక్రటేట్లో చంద్రబాబు కలిసి వరద బాధితులకు తన వంతు సహాయంగా లక్ష రూపాయలు చెక్కుని ఆయనకు అందజేశారు. వరద బాదితుల కష్టాల్ని గుర్తించి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినందుకు శ్రీరామమూర్తిని చంద్రబాబు , లోకేష్ ప్రత్యేకముగా అభినందించారు. ఆయన వెంట శ్రీరామమూర్తి తనయుడు శేఖర్,నవీన్ పాల్గొన్నారు.

# బాలికల లైంగిక వేధింపులపై సమగ్ర విచారణ జరపాలి





**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** రంపచోడవరం నియోజకవర్గంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పర్యవేక్షణ లోపిస్తుందని, జరుగుతున్న పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జూనియర్ కళాశాల విద్యార్థినులపై లైంగిక వేధింపులపై సంఘటనపై ఆమె విచారం వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న సంఘటనలపై చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమశాఖ ఉన్నతాధికారులు గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలపై దృష్టి సారించాలన్నారు. గంగవరం ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన విద్యార్థులను కలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు. ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో పరిస్థితులను మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి విద్యార్థినులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ధనలక్ష్మి భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో ప్రధానోపాధ్యాయుడు లైంగిక వేదింపుల ఘటనపై విచారణాధికారిగా నియమించిన రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కూడా ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. రంపచోడవరం ఏజన్సీ "డివిజన్లో ఆశ్రమ పాఠశాలల దుస్థితిని, వివిధ అంశాలను మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సబ్ కలెక్టర్ కల్పశ్రీ దృష్టికి తీసుకవెళ్లారు. బాలికల ఆశ్రమ పాఠశాలల్లో మహిళ ఉపాధ్యాయులనే నియమించాలని ఇందుకు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సబ్ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, డిసిసిబి మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరావు, వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు జిల్లా కార్యదర్శి దిండి నాగ మహేష్, మత్రిపాలెం సర్పంచ్ వెంకటేశ్వరుదొర, పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటనపై బుధవారం జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. దీనికి సంబంధించి జగ్గంపేట పోలీసుల వివరాలు ప్రకారం.. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన గంధం అమ్మాజీ (74) అనే మహిళ ఈనెల 14వ తేదీన తన ఇంటిలో టీ పెట్టేందుకు గ్యాస్ స్టవ్వు వెలిగించేందుకు గ్యాస్ బండ యొక్క రెగ్యులేటర్ ఆన్ చేయగా ఒక్కసారిగా గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. దీంతో ఆ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. దీంతో ఆమె కుమారుడు గంధం నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగ్గంపేట ఏఎస్ఐ నూకరాజు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## ప్రక్కిలంక గ్రామదేవత మావుళ్ళమ్మకు మకరతోరణం అలంకరణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** ప్రక్కిలంక గ్రామంలో భాద్రపద పౌర్ణమి సందర్భముగా గ్రామదేవత మావుళ్ళమ్మ అమ్మవారికి ప్రతి పౌర్ణమి రోజు గ్రామ మహిళలు, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ పౌర్ణమికి గ్రామస్తుల సహకారంతో మావుళ్ళమ్మ కమిటీ వారు అమ్మవారికి సుమారు 30వేల రూపాయలు విలువచేసే మకరతోరణం అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు, పిల్లలు, పెద్దలు జాతర సంబరాలను తలపించే విదంగా డప్పు వాయిద్యాలతో మకరతోరణాన్ని ఊరేగిస్తూ మహిళలు నీళ్ళబిందెలు తలపై ధరించి పసుపు, కుంకుమ అరటిపళ్ళు కావడి, చీర, గాజులు, ప్రసాదాలతో గ్రామ వీధులలో నడుచుకుంటూ బాణసంచా పేల్చుతూ జై మావుళ్ళమ్మ నామస్మరణతో ఆలయానికి చేరుకుని స్థానిక శివాలయం అర్చకులు కౌతవరపుశర్మ ఆద్వర్యంలో అమ్మవారికి పూజాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించి, వేదమంత్రాలతో అమ్మవారికి మకరతోరణం అలంకరించారు. ఈ కార్యక్రమం జరుగుతుండగా అనేక మంది మహిళలకు అమ్మవారి పూనకం రావడంతో ఆలయం అంతా దైవనామస్మరణతో మారుమ్రోగింది. కార్యక్రమం అనంతరం భక్తులు అమ్మవారికి సుమారు పదిరకాల ప్రసాదాలు నైవేద్యాన్ని సమర్పించి గ్రామస్థులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, గ్రామంలో ప్రజలందరికీ కృత్షతలు తెలిపారు. అమ్మవారు దయతో గ్రామం సుఖసంతోషాలతో ఉన్నట్లు తెలిపారు.

## మండుటెండలో భోజనం వద్ద విద్యార్థులు పడుతున్న అవస్థలు



**కూనవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 18.** మండల కేంద్రంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న బోజన సమయంలో పడుతున్న అవస్థలు. కూనవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3వ తరగతి నుంచి10వ తరగతి వరకు మొత్తం 227 మంది విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు. ఇక్కడ చదువును అభ్యసించే విద్యార్థులంతా పేద,మధ్యతరగతి వర్గానికి చెందిన వారు. మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులు వర్షాకాలంలో జోరు వానలో తడుస్తూ,ఎండాకాలంలో మండుటెండలో భోజనం పట్టుకునే పరిస్థితి. వీరికి నీడనిచ్చే ఎటువంటి రక్షణ లేదు. విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థుల దయనీయ పరిస్థితికి నిదర్శనం. సంబంధిత అధికారులు,దాతలు గాని స్పందించి పేద విద్యార్థులు పడుతున్న అవస్థల నుంచి శాశ్వత పరిష్కారంగా ఒక రేకుల షెడ్డును నిర్మించాలని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జల్లారపు రవీంద్ర,విద్యా కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## నవోమి భౌతికకాయానికి నివాళు లర్పించిన గంటా కృష్ణ, డా.వై.ఎన్.మూర్తి




**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** గజ్జరం గ్రామానికి చెందిన దాసి ప్రసంగి దయాకర్(నాని) మాతృమూర్తి దాసి నవోమి(85) బుధవారం మృతి చెందారు. జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ, డాక్టర్ వై.ఎన్. మూర్తి, గజ్జరం మాజీ సర్పంచ్ సాధనాల యేసు, గొంతు విష్ణు తదితరులు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు పరిసరాలను శుభ్రం చేసిన వైద్యులు వైద్య సిబ్బంది



**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 18.** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు బుధవారం నాడు వైద్యాధికారులు,వైద్య సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంతో పాటు ఆసుపత్రి పరిసరాలలో ఉన్న చెత్తా,పొదలు శుభ్రం చేయడం జరిగింది. ఆసుపత్రి ప్రాంతంలో ఉన్న ప్లాస్టిక్ ను కూడా తొలగించారు. ఆసుపత్రి వాతావణం పరిశుభ్రంగా చూసుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని సూపరింటెండెంట్ డా.కె.మహేశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. వివేక్ నాయక్,డా.సి.తేజ, గైనకాలజిస్టు డా.పి.శ్వేత, ఫార్మాసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, శానిటేషన్ సూపర్ వైజర్ కె.సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,ఎన్.ఆర్.సీ కౌన్సిలర్ కె.రమేష్,సిబ్బంది వై. అనసూర్య,శ్రావణి,బి.లక్ష్మి, రామాంజనేయులు,తేజ,అఖిల్, బాపిరాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** అల్లంపురం హైవే నుంచి ప్రత్తిపాడు గ్రామం వైపు వెళ్లే రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఈ పనులను పరిశీలించారు . గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లకు మరమ్మతులు చేయకుండా గాలికి వదిలేసింది. ఈ రోడ్డు మీదుగా నిత్యం అనేక వాహనాలు, పాదచారులు, వాణిజ్య రవాణా వాహనాలు వెళుతుంటాయి. దీంతో చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య ను గుర్తించిన ఎం ఎల్ఏ స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బుధవారం ఆయన రోడుకు జరుగుతున్న తాత్కాలిక మరమత్తు పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కాళ్ళ గోపికృష్ణ, పైబోయిన వెంకటరామయ్య, చెరుకూరి జగత్ సోమశేఖర్, కూచిపూడి వెంకటరత్నాజీ, బి ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాల పోరాటలలో ఏచూరి పాత్ర కీలకమైనది.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** వామపక్షాల పోరాటాల్లో ఏచూరి సీతారాం పాత్ర కీలకమైనదని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పాకాల పాటి సోమరాజు అన్నారు. ఇటీవల మరణించిన ఏచూరి సీతారాం సంస్మరణ సభ స్థానిక సిఐటియు అనుబంధ క్వారీ లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించారు. సభలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ ఏచూరి విద్యార్థి దశ నుండి వామపక్ష పోరాటాలలో తనదైన ముద్ర వేశారన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన యోధుడు సీతారాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, రౌతు సత్యనారాయణ, గాంధారపు ఉప్మాకర్ రావు, బూడి జగదీష్, ముప్పిడి శామ్యూల్, చింతపల్లి రాజులమ్మ, పూలమాటి పద్మలత, విజ్జిన మంగ, విప్పర్తి అప్పలకొండల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుధవారం జరిగే వారపు సంత ను పరిశీలించిన ఐటిడిఏ పి ఏ అపూర్వ భరత్



**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18** చింతూరు గ్రామంలో ప్రతి బుధవారం జరిగే వారపు సంతలో గిరిజనులు విక్రయించే వివిధ రకాలైన వస్తువులు న్యాన్యతవి అమ్మాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ వ్యాపారస్తులకు తెలియజేయడం జరిగింది. జరిగే వారపు సంతను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా వ్యాపారస్తులు ఏఏ నిత్యవసర సరుకులు వివిధ రకాలైన సామాగ్రి తీసుకువచ్చి, అమ్ముచున్నది పరిశీలించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ ఈ సంతలో గిరిజను విక్రయించే వస్తువులు న్యాన్యత గలవి అమ్మాలని లేనియెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ వారపు సంతలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం చింతూరులో ఆర్టీసీ బస్టాండ్ ను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ బస్టాండ్ ఆవరణలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేయించాలని అదేవిధంగా ఈ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వివిధ రకాలైన వ్యాపారాలు చేయుటకు కొట్టు గదులు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేసే సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఐటిడిఏ స్పందన కార్యక్రమం లో 41 అర్జీలు



**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18** ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్, ఐ.ఏ.ఎస్., ఐ.టి.డి.ఏ మీకోసం (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమము నిర్వహించటం జరిగినది. ఈ స్పందన కార్యక్రమములో 41 అర్జీలు పి ఓ ఆఫీస్ కి వచ్చాయి. వచ్చిన అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. అందులో భూసమస్య10, ఆర్%ఒ%ఆర్ ప్యాకేజ్ 04, జీవనోపాది కొరకు 05, ఆర్ %ఒ%ఆర్ పాకేజ్ కొరకు 04, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా కొరకు 01, సెటిలెమెంట్ పట్టా కొరకు 02, ఇతరులు 19, అర్జీలు రావటం జరిగినది అని తెలిపారు. సమస్యల త్వరగ పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ప్రాజెక్టు అధికారి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# గణనాధుని లడ్డు వేలంపాటలో రూ.1 లక్ష,8 వేల 703లకు దక్కించుకున్న పైల శైలజ.

**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** స్థానిక దిబ్బల పాలెం సాయి నగర్ లో మంగళవారం రాత్రి నిర్వహించిన గణనాధుని లడ్డు వేలంపాటలో రూ. 1 లక్ష, 8 వేల 703 లకు లడ్డూను పైల శైలజ దక్కించుకున్నారు. ఏలేశ్వరం పట్టణంలో గణేష్ ఉత్సవాల్లో జరిగిన లడ్డూల వేలం పాటలో ఇదే అత్యధికం. గత పది సంవత్సరాలుగా దిబ్బల పాలెం సాయి నగర్ లో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గణనాధునికి నవరాత్రులు ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. విశేషంగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాధునికి ఉత్సవాల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కమిటీ సభ్యులు శభాష్ అనిపించుకున్నారు.

అనంతరం స్వామి వారికి సమర్పించిన 18 లడ్డూలను వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పైల శైలజ ఒక లక్ష 8 వేల 703 రూపాయలు అత్యధిక ధర పెట్టి గణనాధుని 18 లడ్డులను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ వేలంపాటలో స్వామివారి లడ్డూలను సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏలేశ్వరంలో దిబ్బల పాలెం సాయి నగర్ లో ఉన్న గణనాథుని మండపం వద్ద రికార్డు స్థాయిలో



స్వామి వారి లడ్డూలు వేలంపాటలో ధర పలకడం ఏ మండపం వద్ద జరగలేదన్నారు. కాగా శుక్రవారం నాడు స్వామివారి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు బుల్లియ్య, చల్లా రాము, గోపాలపురం సాయి, నూకపయ్య సతీష్ వై ఆర్ సి, పోలవరపు శ్రీనివాసరావు (బొమ్మల శీను), చింతలపూడి ప్రసాద్, ఓమ్మి చరణ్, పర్వత రమేష్ తదితర కమిటీ సభ్యులు ఉన్నారు.

# మన పెద్దాపురం ఫేస్ బుక్ టీం సేవలు అభినందనీయం

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :** మన పెద్దాపురం ఫేస్ బుక్ టీం సభ్యులు సేవలు అభినందనీయమని పెద్దాపురం ఎస్ఐ వి. మౌనిక అన్నారు. మన పెద్దాపురం ఫేస్ బుక్ టీం ఆధ్వర్యంలో ప్రతీ బుధవారం గర్భిణీ స్త్రీలకు మాతృత్వం పేరుతో అందిస్తున్న ఆహార పంపిణీ కార్యక్రమంలో ఎస్ఐ మౌనిక పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతీ బుధవారం వారికి అవసరమైన ఆహారం అందిస్తున్న టీం సభ్యులు సేవలు అభినందనీయమన్నారు. యువత ఇలాంటి సంస్థలను ఆదర్శంగా తీసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మన పెద్దాపురం ఫేస్ బుక్ టీం అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ మన పెద్దాపురం ఫేస్ బుక్ టీం సభ్యులు, దాతల సహాయ సహకారాలతో 26వ వారం మాతృత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. లూధరన్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల సహాయ, సహకారాలతో ఈవారం సుమారు 150 మంది గర్భిణీలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మన పెద్దాపురం ఫేస్ బుక్ టీం సభ్యులు ఖండవిల్లి సత్యనారాయణ, లక్ష్మణ్ దివాకర్ తమనార, హైదర్




అలీ. గొల్లపూడి రామకృష్ణుడు, బాబీ నాయుడు తోట, మార్ని అన్వేష్. జి. శివశంకర్, సింగంపల్లి తరుణ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం రైతులను ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి

**టి.నరసాపురం, పెన్ పవర్, సెప్టెంబర్18:** ఎన్నో ఆశలతో అప్పులు తెచ్చి మరి సాగు చేసిన ఎర్రచందనం పంటను అమ్ముకోవటానికి వీలు లేకుండా ఉందని దళారుల నుండి రక్షణ కల్పించి ప్రభుత్వం గిట్టుబాటు ధర నిర్ణయించి ఎర్రచందనం పంటను కొనుగోలు చేయాలని మండలంలోని మక్కినవారిగూడెం కొల్లి వారి గూడెం గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఎర్రచందనం సాగు చేస్తున్న రైతులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ తోటల వద్దకు తీసుకువెళ్లి ఎర్రచందనం మొక్కల ను చూపించి ఎన్నో ఏళ్ల నుంచి కష్టపడి అప్పులు తెచ్చి మరి ఎర్రచందనం పంటను సాగు చేశామని అవి పెరిగి ప్రస్తుతం కోతకు వచ్చాయని కానీ దళారులు తక్కువ రేటుకు తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని తమ పంట మార్కెట్లో ప్రస్తుతం టన్ను కోటి 30 లక్షల వరకు పలుకుతుందని దళారులు తక్కువ సొమ్ముతో దక్కించుకోవాలని ప్రభుత్వం మీ పంటను ఎలా కొనుగోలు చేస్తుందో చూస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. మక్కిన వారి గూడెం చెందిన రైతు సిరిమల సూర్య ప్రకాశ రావు 40 సంవత్సరాల క్రితం తనకున్న భూమిలో 500 మొక్కలు వేశారని వాటిలో ఇప్పుడు 100 మొక్కలు పెరిగి కోతకు వచ్చేయి అన్నారు. ఏళ్ల తరబడి ఎందరో బేరగాళ్లు



వచ్చి చూసి వెళ్ళిపోతున్నారని తక్కువ రేటుకు అమ్మమని ఒత్తిడి చేస్తున్నారని కానీ ప్రభుత్వం తమను ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించి తమ పంటను అమ్మేంచే ఏర్పాట్లు చేయాలని కోరుకుంటున్నారు. సుమారు 100 ఎకరాలలో 1000 మొక్కల వరకు కోతకు వచ్చి అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ భూమిలో వేరే పంట చేసుకున్నటానికి అవకాశం లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నామని ఆవేదన చెందుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సమావేశంలో రైతులు ముళ్ళపూడి రఘురాం శ్రీనివాస్ ఎన్ చంద్రమోహన్ పత్తి కోటేశ్వరరావు ఆచంట వెంకటేశ్వరరావు పాపోలు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత-ఎంపీపీ సత్యనారాయణ

**గోపాలపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ఎంపీడీవో ఆర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి చెక్ పోస్ట్ సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు స్వచ్ఛత వాక్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చెక్పోస్ట్ సెంటర్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యవంతమైన ప్రజలు సమాజానికి అవసరం అన్నారు. విద్యార్థుల నుండి అన్ని వయసుల వారు ఆహార పదార్థాలు వంటివి భుజించేటప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టిడిపి మండల శాఖ అధ్యక్షులు రంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు జేష్ట శ్రీధర్,




మండల బిజెపి అధ్యక్షులు శ్రీనుబాబు,పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకయ్యమ్మ, కూనపం ప్రసాద్ బాబు, సచివాలయాల సిబ్బంది, జాతీయ ఉపాధి హామీ పథకం, డ్వాక్రా సంఘం సభ్యులు ఐసిడిఎస్ సిబ్బంది ,మహిళా సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్,సెప్టెంబర్ 18**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే మద్దిపాటి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అందరినీ ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. దశల వారీగా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరద సమయంలో ఎమ్మెల్యే సేవలను సీఎం చంద్రబాబు కొనియాడారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: సూపర్వైజర్ మోహన్ రాణీ



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్-18:**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు పోడూరు సూపర్వైజర్ కే మోహన్ రాణి అన్నారు.ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం పండితవిల్లూరులో గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామ అధ్యక్షుడు నామాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే బాల సంజీవిని కిట్లను వినియోగించుకోవాలన్నారు. ప్రతిరోజు వష్మాహారం ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు రక్తహీనత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. సూపర్వైజర్ మోహన్ రాణి మాట్లాడుతూ బాలికలు, గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ %ఖ%. మోహనరాణి, కార్యక్రమంలో నిమ్మన గణేష్ కొండేటి కనకదుర్గ, జిఎంఎస్.కె ఎస్ దేవి, ఏడబ్ల్యుడబ్ల్యు ఎస్. భాగ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఎర్ర బస్సు ఏర్పాటు చెయ్యరూ

**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** నియోజకవర్గ,మండల ముఖ్య కేంద్రం అయిన గోపాలపురం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి గురించి పట్టించుకోకపోవడం బాధాకరమని పలువురు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నేడు సమాజం శాస్త్ర సాంకేతిక రంగాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పటికీ మారుమూల గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు అనడంలో ఎటువంటి సందేహము లేదు. ముఖ్యంగా ప్రజా రవాణా వ్యవస్థ నియోజకవర్గంలో పూర్తిగా దెబ్బ తిన్నది అని చెప్పవచ్చు. జాతీయ రహదారిని కలిగియున్న ఈ మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు ఇప్పటికీ ప్రభుత్వ నడిపే ఎర్ర బస్సు ముఖం గ్రామస్తులు చూసిన దాఖలాలు లేవు. జాతీయ రహదారిపై నిత్యం వందనాది బస్సులు సుదూరం ప్రయాణం సాగిస్తూ ఉన్నాయి. అయితే మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం బాధాకరం. గత 15 సంవత్సరాల క్రిందట మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ రాజమండ్రి ,నిడదవోలు, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, డిపోలకు చెందిన బస్సులు గ్రామాలలో తిరుగుతూ ఉండేవి.కొవ్వూరు, రాజమండ్రి డిపోలకు చెందిన బస్సులో యర్నగూడెం,యాదవోలు, వాదాలకుంట, గోపాలపురం మీదుగా కొవ్వూరు నుండి రాజమండ్రి చేరుకునేవి. నిడదవోలు డిపోకు చెందిన బస్సు




యర్నగూడెం,యాదవోలు, గోపాలపురం ,దొండపూడి, పోలవరం గ్రామాల మీదుగా వెళ్ళేది. తాడేపల్లిగూడెం డిపోలకు చెందిన బస్సు కొయ్యలగూడెం, జగన్నాధపురం, గుడ్డిగూడెం, మీదుగా దొండపూడి వెళ్ళేది. జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్సు కొయ్యలగూడెం, జగన్నాధపురం,నందు గుడ్డిగూడెం మీదుగా దొండపూడి వెళ్ళేది. అయితే రహదారులు శిథిలమైపోయిన కారణంగా ప్రస్తుతం ఈ బస్సులు ఏమీ రావడం లేదు. గత దశబ్దం న్నర క్రిందట ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో తిరిగే బస్సులు ప్రస్తుతం ఒక్కసారి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం రహదారులు పాడైపోవడమేనని పలువురు చెబుతున్నారు. మండలంలోని ప్రధాన పెద్ద రహదారి దొండపూడి వెళ్లే రోడ్డు ఎన్నికల ముందు వరకు ఆ రోడ్డు గోతులమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించేది. ఎన్నికల ముందు తొక్కిరెడ్డిగూడెం వరకు హడావిడిగా రోడ్డు నిర్మాణం గావించారు. తొక్కిరెడ్డిగూడెం నుంచి గోపాలపురం రహదారి నిర్మాణపు పనులు మధ్యలోనే ఆగిపోయి రోడ్డు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. తాళ్లపూడి మండలం మీదగా గుడ్డుగూడం వెళ్ళే బస్సు గజ్జరం నుండి గోపవరం మీదుగా దొండపూడి వెళ్లే బస్సులు సైతం అంతంత మాత్రమే. విశేషమేమిటంటే గోపాలపురం మండలంలోని కోమటికుంట, కరిచర్లగూడెం, సంజీవపురం, తదితర గ్రామాల ప్రజలు ఏం పాపం చేశారో తెలియదు కానీ ఆ గ్రామంలో బస్సును మాత్రం వారు చూడలేదు. ప్రభుత్వ వారి బస్సు ఎక్కాలంటే సుదూర ప్రాంతం నడిచి రావలసిందే. గతంలో దొండపూడి రహదారికే బస్సు వెళ్లడం లేదని గ్రామస్తులు అప్పటి శాసనసభ్యులు తలారి వెంకట్రావు దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. ఆయన స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేశారు. అయితే అది మూడు రోజులు ముచ్చటగా మారిందే తప్ప ప్రజల అవసరాలను తీర్చలేదు. ప్రస్తుతం సమస్యను వెదుళ్ళకుంటా, వాదాలకుంట గ్రామాలకు చెందిన ప్రజలు ప్రస్తుత శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమస్యపై యువ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు స్పందించి గతం నుండి ఇప్పటివరకు ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఈ గోపాలపురం మండలంలో బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తారని పలువురు కోరుతున్నారు.

# ఆక్రమణలు తొలగింపు-కమిషనరు కేతన్ గార్గ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** నగర పాలక సంస్థ అధికారులు రోడ్డు ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. దేవి చౌక్ నుండి జాంపేట సెంటర్ ప్రధాన రహదారి పై.. రోడ్డును ఆక్రమించి కట్టిన కట్టడాలను కూల్చివేశారు. భారీ బందోబస్తు నడుమ జేసీబీ తో ఫుట్ పాత్పై ఉన్న మెట్లను, కట్టడాలను జేసీబీ సాయంతో తొలగించారు. నగరంలో ప్రధాన రహదారులలో ఉన్న అభ్యంతరకరమైన ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని ప్రణాళికా విభాగము అధికారులను కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. నగరంలో రోడ్లు మరియు డ్రైన్ల పై ఉన్న ఆక్రమణల వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వివిధ మాధ్యమాల ద్వారా ఫిర్యాదులు వస్తున్నాయని వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని గుర్తించి ఈ అంశం పై సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో చర్చించి, ఈ ఆక్రమణలను తొలిగించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ ప్రణాళికను అమలు చేసేందుకు ప్రణాళికా విభాగము అధికారులతో 3 టీంలను నియమించామని, ఈ టీములు 17వ సెప్టెంబర్ తేదీన, ముఖ్య కూడళ్ళు మరియు రోడ్లలో ఉన్న వివిధ వ్యాపార సంస్థలు మరియు షాపులు ముందున్న రోడ్డు మరియు డ్రైన్లు, ప్రభుత్వానికి సంబందించిన ఆస్తులుగా పరిగణింపబడతాయని, వాటి పై మెట్లు, రాంపులు మరియు ఇతర కట్టడాలు బిల్డింగ్ ప్లాన్ నియమాలకు విరుద్ధమని తెలుపుతూ అవగాహన కలిగించడం జరిగిందని తెలియచేసారు. తొలి



విడతలో స్థానిక 32వ ఆజాద్ చౌక్ క్లాక్ టవర్ నుండి అల్లూరి సీతారామ రాజు విగ్రహం వరకు ఆక్రమణలును గుర్తించి, 26 డ్రైన్ ఆక్రమణలను, 15 రూఫ్ షేడ్ లను మరియు 2 తోపుడు బళ్లను తొలిగించారు. ఇదే విధంగా, నగరంలో ఇతర ప్రాంతాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య మరియు ఇండ్ల మధ్య ఉండే రోడ్డు మరియు డ్రైన్ ల పై ఉండే ఆక్రమణలను కూడా తొలిగిస్తామని తెలియచేసారు. ఆక్రమణల తొలగింపు కార్యక్రమములో పట్టణ ప్రణాళికా విభాగము డిప్యూటీ సిటీ ప్లానరు, అసిస్టెంట్ సిటీ ప్లానరు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు, ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధలనకు లోబడి బాణసంచా తయారీ, విక్రయాలు చేయాలి

### -తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :** జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్ వారు. ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారము భద్రత చర్యలు తీసుకుంటున్నారా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో భాగంగా గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జనసంచార ప్రదేశంలో అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా సామాగ్రిని సీజ్ చేసి, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ గోడౌన్లు, దుకాణ దారులకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని, దీపావళి బాణసంచా తయారీదారులకు మరియు విక్రయదారులకు సూచనలు చేశారు.

బాణసంచా తయారీదారులు, అమ్మకం దారులు స్టోరేజ్ పాయింట్ కలిగి



ఉన్నవారు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి బాణాసంచా అక్రమంగా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని , అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. జిల్లాలో అనధికారిగా బాణసంచా సామాగ్రి, పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు. పోలీసు వారి నుండి గాని ఫైర్ డిపార్ట్మెంట్ నుండి గాని ఎటువంటి అనుమతులు పొందకుండా తమ తమ సొంత ఇళ్లల్లో రహస్యముగా డబ్బు ఆశతో మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నారని సమాచారము ఉన్నది, దీని కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నది. ఇటువంటి వ్యక్తులపై పోలీసు వారి నిఘా కొనసాగుతుంది. కావున ఇటువంటి వ్యక్తులు ఎక్కడైనా రహస్యముగా



మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని నిల్వ ఉంచినట్లుగానే సమాచారం ఉన్నచో పోలీసు వారికి వెంటనే 112 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడును మరియు అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకుని వారిపై కేసులు నమోదు చేయబడునని ఎస్పీ హెచ్చరించారు.

# 5 లక్షల విలువగల 100కేజీల గంజాయి పట్టివేత






### జూన్ నెల నుండి ఇప్పటివరకు 2275 కేజీల గంజాయి స్వాధీనం

### గంజాయి నిర్మూలగనకై 100రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా 100 కేజీల గంజాయి పట్టివేత

**చింతూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** గంజాయి నిర్మూలనకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చింతూరు పోలీస్ స్టేషన్ ముందు వాహనాలు తనిఖీ చేస్తుండగా 5 లక్షల విలువగల 100 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఒడిశాలోని కుర్మనూర్ నుండి మహారాష్ట్రకు చెందిన స్వప్నిల్ రాతిలాల్ కోలి, ఆకాశ్ విషయాలు చావాల్ లను షిఫ్ట్ డిజైర్ కారు లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని చింతూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు. అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపీస్ మాట్లాడుతూ, గంజాయి నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో




భాగంగా, చింతూర్ సబ్ డివిజన్ పరిధిలో జూన్ 2024 నుండి, 24 గంజాయి కేసులను నమోదు చేసి 64 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. వారి వద్ద నుండి ఒక్క కోటి 13 లక్షల 75 వేల రూపాయల విలువగల, 2275 కేజీల గంజాయిని స్వాధీనపరచుకోవడం జరిగిందని అన్నారు. ఇక ముందు కూడా చింతూరు సబ్ డివిజన్ పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణాను అరికడతామని తెలిపారు. అంతర్రాష్ట్ర పోలీసులతో కోఆర్డినేషన్ పెట్టుకొని బయట రాష్ట్రాల్లో ఉన్న గంజాయి నిందితులను కూడా పట్టుకుంటామని తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయండి





**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.18** మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బుధవారం టి.డి.పి. పార్టీ మండల నాయకులు గురువారం జరగబోవు,అభయ ఆంజనేయ స్వామి గుడి,దగ్గర అన్నదానం ఏర్పాటులను, పరిశీలించారు.గురువారం జరగబోవు శ్రీ విఘ్నేశ్వర స్వామి అన్నదాన కార్యక్రమానికి,చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా యాబై కేజీల బియ్యం అందజేశారు.అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని,ఆలయ కమిటీవారు కోరారు. చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్,ఖాన్,కు ఉమ్మడివరం ఆలయ కమిటీ సిబ్బంది.కృజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్ప రాజ్,ముత్యాల రామారావు,బొర్రా నరసింహ రావు,ఆచంట శ్రీనివాస్, ముత్యాల మల్లిఖార్జున రావు,సిద్దు,శంకర్,రాజు,చక్రపాణి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## తొలి తిరుపతిలో నవరాత్రి దీక్షలు విరమణ



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 17 :** వినాయక చవితి సందర్భంగా గణపతి నవరాత్రి దీక్షలు చేపట్టిన పది మంది భక్తులు బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి కాకినాడ భోగి గణపతి పీఠం నుంచి తొలి తిరుపతికి చేరుకున్నారు. పీఠం ఉపాసక గురుస్వామి దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి పుణ్యక్షేత్రంలో నవరాత్రి దీక్షలు విరమించడం జరిగిందన్నారు. ప్రతీ సంవత్సరం

నవరాత్రి దీక్షలు జరుగుతాయని, అలాగే ప్రతీనెల సంకష్టహర చతుర్ధి ముందు మూడు రోజులు పాటు గంధం రంగు వస్త్ర మాలాధారణలో గణపతి దీక్షలు చేసి చతుర్ధి రోజు ఉపవాసం చేయడం ద్వారా ఏటా మూడు సార్లు నిర్వహించడంతో నవరాత్రి దీక్షలు పూర్తవుతాయని అన్నారు. మండల కాలంలో చేసే ఫలితం, యజ్ఞయాగాదుల వల్ల పొందే ఫలం ముక్కోటి దేవతల ఆరాధన వైభవం నవరాత్రి దీక్షల వలన కలుగుతుందని ముద్గళ మార్కండేయ పురాణంలో చెప్పబడిందని ఆయన పేర్కొన్నారు.

## చందన వెంకన్నకు లక్ష రూపాయలు విరాళం






**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ చందన వెంకటేశ్వర స్వామి కొలివే ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాది గా భక్తులు తరలివచ్చి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. బుధవారం స్వామివారి అష్టోత్తర పూజలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఊబలంక గ్రామానికి చెందిన వేత్స వెంకటేశ్వరరావు నాగ వరలక్ష్మి దంపతులు స్వామివారికి 1,00,111,రూ, విరాళంగా అందజేశారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ బి కిషోర్ కుమార్ స్వామి అందజేశారు.

## నేడు వర్చువల్ గా ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించనున్న ప్రధాని

Devi FISHERIES

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :** ఫుడ్ ఇండియా 2024 పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ గురువారం వర్చువల్ విధానంలో దేశవ్యాప్తంగా పలు పరిశ్రమలను ప్రారంభించబోతున్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో దేవీ ఫిషరీస్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుచేసిన కొత్త రొయ్యల ప్రాసెస్సింగ్ యూనిట్ ను ప్రధాని మోదీ ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని జగ్గంపేట దేవీ ఫిషరీస్ లిమిటెడ్ వారు తెలిపారు.

## స్వచ్ఛభారత్ సాధన కోసం 2కె రన్



**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** స్వచ్ఛభారత్ కోసం మండలంలోని మార్టేరు పంచాయతీ ఆధ్వర్యంలో 2కె రన్ బుధవారం జరిగింది. ఈ 2కె రన్ లో మొదటి, రెండవ విజేతలుగా ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ కు చెందిన మొదటి విజేతగా షేక్ సిరాజ్ బాషా, రెండవ విజేత, మునకల సాంబ సూర్య గెలుపొందారు. వీరు విజయం సాధించడం పట్ల ట్రస్ట్ ఫౌండర్ ఇంటర్నేషనల్ బాస్కెట్బాల్ ఆటగాడు సత్తి సుబ్బన్న రెడ్డి, ట్రస్ట్ సభ్యులు మురళి శ్రీను, లక్ష్మణ రెడ్డి, రామారెడ్డి, సోమరెడ్డి సత్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ,వీరికి ప్రతిరోజూ కోచింగ్ ఇస్తున్న తేజ కృష్ణరెడ్డి కి, మార్టేరు స్కూల్ డ్రిల్ మాస్టారు కర్రి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత - సర్పంచ్ భరత్




**గోపాలపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత సామాజిక బాధ్యతగా తీసుకోవాలని యర్నగుడెం గ్రామ సర్పంచ్ బొంత భరత్ బాబు అన్నారు. గ్రామ స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవ సందర్భంగా స్వచ్ఛత రన్ కార్యక్రమం నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామ కూడలి వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ భరత్ బాబు మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం మురికి నీటి నిల్వలు వంటివి లేకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామంలో ఏవైనా పారిశుద్ధ్య సమస్యలు ఉంటే ప్రజలు వెంటనే ఎత్తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే పరిశుభ్రమైన కాకి చల్లార్చిన నీటిని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాణి, సచివాలయాల కార్యదర్శి జి. రవికుమార్, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులు చత్రపతి శివాజీ, సిబ్బంది హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ పై సమీక్ష



**పెనుమంట్ర,పెన్ పవర్,సెప్టెంబర్-17:**మండల కేంద్రం పెనుమంట్ర మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ధాన్యం సేకరణ పై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా స్థానిక తహసిల్దార్ వై. రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024-25 సం. గాను రైతు సేవ కేంద్రాల ద్వారా దాన్ని సేకరణ జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణకు అన్ని రకాల పరికరాలు సొసైటీ వారు సమకూర్చాలని ఆదేశించారు. పెరిగినటువంటి ధాన్యం క్వింటాలకు సాధారణ రకానికి రూ.2300/- గాను, ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు రూ.2320/- నిర్దేశించడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోనె సంచులు కూడా సిద్ధం చేశామన్నారు. రైతులు ధాన్యం కొనుగోలుకు ఈ-పంట తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోషిలా, ఎంపీడీవో పి పద్మజ, రెవిన్యూ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం.





ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం బుధవారం నిర్వహించారు. కళాశాల ఆవరణలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత అధ్యక్షత వహించి ఓజోన్ పొర భూమిని గొడుగు వలె కాపాడుతుందని దాన్ని మనందరం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా వి. మల్లికార్జున శర్మ రసాయన శాస్త్ర విభాగాధిపతి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల జగ్గంపేట) హాజరై విద్యార్థులకు ఓజోన్ పొర యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దీనిలో భాగంగా క్లోరోఫ్లోరో కార్బన్ల వినియోగం తగ్గించాలని ఓజోన్ పొర క్షీణిస్తే వచ్చే ప్రతికూల ప్రభావాలు గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ డి చెన్నారావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అవసరమే కానీ దాన్ని సరైన మార్గంలో వినియోగించాలని పర్యావరణ కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ ప్రయాగ మూర్తి, అధ్యాపకులు కె. వెంకటేశ్వరరావు, వి.రామారావు, కె. సురేష, వి.వి.ఎస్. ప్రసాద్, ఎస్కే మదీనా,వీరభద్రరావు, బంగారు రాజు .శ్రీమతి పుష్ప, కుమారిమేరీ, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగవరం గణనాధునికి ఘనంగా వీడ్కోలు





**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 18:** గణపతి నవరాత్రులు పురస్కరించుకొని స్థానిక రామాలయం వద్ద హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథులను యువత సో కమిటీ సభ్యులు ఘనంగా శోభయాత్ర నిర్వహించి నిమజ్జోత్సవం చేపట్టారు. భారీ గణనాథులను పాత గంగవరం ,కొత్త గంగవరం, చిన్న అడ్డపల్లి ,పెద్ద అడ్డపల్లి, ఏటి పల్లి ,జడేరు మీదుగా శోభయాత్ర కొనసాగి మండల సరిహద్దులో గల పెద్దేరు వాగులో నిమజ్జనం చేశారు .బాణాసంచాలు యువతి యువకుల కేరింతలు ,కోలాటాలు నడుమ శోభయాత్ర ఘనంగా జరిగింది . సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .అలాగే ఆదివారం రామాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఉత్సవ కమిటీ సభ్యులు, యువసేన సభ్యులు మడకం వెంకటరమణ అనిల్ ,గోపి, నవీన్, గణేష్, స్వామి, పవన్, సాయి వెంకట్ ,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యత్వం పొందండి: పద్మారావు

### వేడంగిలో బిజెపి సభ్యత్వ నమోదు చేసిన పద్మారావు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -18:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వం పొందాలని పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి యర్రంశెట్టి పద్మారావు అన్నారు. పద్మారావు ఆధ్వర్యంలో బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి వేడంగిలో ఇంటింటిని సందర్శించి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బిజెపి ముఖ్య ఉద్దేశం అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమ అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రం లో ఎన్డీఆర్ కూటమి ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రానికి నిధులు సమకూరడంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వం బలపరిచేలా బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నెల్లా వాసు, వెంకట్, యర్రంశెట్టి సత్యనారాయణ, కే సతీష్ పాల్గొన్నారు.

# రాజమండ్రి లో పర్యటించనున్న మహిళ కమిషన్ చైర్మన్ గజ్జల వెంకటలక్ష్మి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:**సెప్టెంబర్ 19 , 20 తేదీల్లో రెండు రోజులు పాటు రాజమహేంద్రవరం లో మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పర్యటిస్తున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ సి డబ్ల్యూ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రీయ పోషణ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి హాజరవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పర్యటన లో భాగంగా ప్రత్యేక మహిళా జైలును సందర్శించనున్నట్లు తెలిపారు. అలాగే రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా మహిళల నుంచి ఆర్ అండ్ బి అతిథి గృహంలో అర్జీలను స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో బాధిత మహిళల ఫిర్యాదులు స్వీకరించుటకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు 19.09.2024 గురువారం మ. 03.00 -04.00 వరకు 20.09.2024 శుక్రవారం మ.02.00 - 03.00 వరకు మహిళా కమిషన్ చైర్పర్సన్ అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయ వర్గాలు తెలియజేశారు.

# పండ్లమొక్కలు నాటిన మనం ఆర్ట్స్ అకాడమీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** రాజమండ్రి నగరంలో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటుతున్న మనం ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు ఇజ్జిన వినోద్ కుమార్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్యానశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.స్వాతి (ఎడిహెచ్)కోరారు.మనం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో దామెర్ల రామారావు మెమోరియల్ ప్రభుత్వ ఆర్ట్ గ్యాలరీ రోడ్డులో బుధవారం మనం-పచ్చదనం కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన స్వాతి పండ్ల మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారివెంట మొక్కలునాటి పెంచితే ఎందరికో నీడను ఇస్తాయని,నగరంలో వాతావరణ సమతుల్యానికి దోహదపడతాయని అన్నారు. పండ్ల మొక్కలునునాటి వాటికి ట్రీ గార్డులు కూడా ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారు.కార్యక్రమంలో దామెర్ల రామారావు ఆర్ట్ అకాడమీ కార్యదర్శి పి.వి.ఎస్.కృష్ణారావు,మహిళా గ్రంథాలయ అధికారిణి అబ్బిరెడ్డి చంద్ర పద్మావతి,మనం ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు ఇజ్జిన నవీన కుమారి, కొవ్వూరు డబ్ల్యూఎస్ఈఎస్ శానిటేషన్ కార్యదర్శి పాపోలు హారిక,మనం ఆర్ట్స్ అకాడమీ సభ్యుడు డాక్టర్ కె.ఎన్.స్వామి (బొబ్బిల్లంక), వరదా వెంకటరత్నం ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి పి.వీరభద్రరావు పాల్గొని పండ్ల మొక్కలు నాటి ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు.

### విచారణ అధికారిగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 18:** గంగవరం మండలం గంగవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయులు చంద్రు రామకృష్ణపై విచారణ అధికారిగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీని నియమించినట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చాంబర్లో ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గంగవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన చంద్రు రామకృష్ణను ముందుగా ప్రాథమిక విచారణ జరిపి విధులనుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అంశంపై రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీని విచారణ చేసి 20 రోజుల్లో నివేదికలు సమర్పించే విధంగా విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణ

**బొమ్మూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :**మహిళా ప్రాంగణంలో మహిళలు, యువతులకు పలు కోర్సుల్లో ఉచి తంగా శిక్షణ ఇస్తున్నామని ప్రాంగణం ఇన్చార్జ్ జిల్లా మేనేజర్ నర్సమ్మ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టైలరింగ్, స్వీట్స్ అండ్ స్నాక్స్ తయారీ కోర్సులకు 5వ తరగతి, బ్యూటీషియన్ కోర్సుకు 10 వ తరగతి చదివిన వారు అర్హులన్నారు. కోర్సు వ్యవధి నెల ఉంటుందని, 18 ఏళ్ల నుంచి 45 సంవత్సరాల లోపు వయసున్న వారు అర్హులని తెలిపారు. ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని, 23 నుంచి తరగతులు ప్రారంభమవు తాయని వివరించారు. నిష్ణాతులైన అధ్యాపక సిబ్బందితో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, కోచింగ్ పూర్తయిన తర్వాత సంస్థ తరఫున సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు ఎటువంటి కోర్సులు నేర్చుకోవడం ద్వారా ఆర్థికంగా నిలబడవచ్చని అన్నారు. ఈ కోర్సులను రాజమహేంద్రవరం రూరల్ సిటీ ఏరియాలో పలు మహిళలు ఈ కోర్స్ నేర్చుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. 8333921340 సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.గా ప్రాథమిక విచారణ జరిపి విధులనుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అంశంపై రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీని విచారణ చేసి 20 రోజుల్లో నివేదికలు సమర్పించే విధంగా విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.



## వరద బాధితులకు రూ.25 వేలు విరాళం

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -18:**విజయవాడ వరద బాధితులకు అండగా ఉంటానంటూ ముందుకు వచ్చిన భీమవరం బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాసరావు 25 వేల రూపాయల చెక్కును కలెక్టర్ చదలవాడ నాగరాణికి కలెక్టరేట్ ఛాంబర్ లో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ నాగరాణి కృతజ్ఞతలు తెలిపారు.

## యువత సన్మార్గంలో పయనించాలి-అడ్డతీగల సిఐ నరసింహమూర్తి



**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 18:** యువత సన్మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఆయన సమావేశం అయ్యారు. యువత మంచి విద్యాబుద్ధులతో లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మద్యం, ధూమపానం ,మత్తు కలిగించే పదార్థాలను సేవించడం ద్వారా జీవితాలను పాడు చేసుకోవద్దని ఆయన సూచించారు. ఇంటర్మీడియట్ స్థాయి అంటే విద్యార్థికి భవిష్యత్తుకు పునాది వేసుకోవడమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, గంగవరం ఎస్ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.